# <u>పత్రికా ప్రకటన</u>

తేది.07.11.2017.

## పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డుకు ఒకరోజు హోంగార్డుల వేతనం నుండి రూ.3,96,000/-ల ఆర్ధిక సహాయం

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్ధిక సహాయం ఉండదు. దీని వలన పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోషియేషన్ కృషి చేస్తుంది. ఈ ప్రయత్నాన్ని నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్. గారికి తెలియజేయగా సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ది.01.09.2017న పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డ్ శ్రీమతి పుట్టపు నారాయణమ్మ (డబ్ల్యూ.హెచ్.జి. నెం. 618)కి రూ.3,96,000/-ల నగదు చెక్కును పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-2 శ్రీ క్రాంతీ రాణా టాటా ఐపిఎస్, హోంగార్డు కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

-- xx --